క్లుప్తంగా

చదువుతోనే సమాజంలో గుర్తింపు

మహబూబాబాద్ అర్బన్: ఉన్నత చదువులు, ఉద్యోగంతోనే సమాజంలో విలువ, గుర్తింపు ఉంటుందని సామాజిక చైతన్య వ్యవస్థాపకులు గుగులోత్ కిషన్ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో ఎస్సీ స్టడీ సర్కిల్ సెంటర్‌ను గురువారం కిషన్ నాయక్ సందర్శించి, మహనీయుల పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు దుడ్డెల రామ్మూర్తి, వీరన్న, బాలు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

గార్ల: మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన ఊరోజు లచ్చమ్మ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 15 క్వింటాళ్ల రేషన్ బియ్యంను పట్టుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్‌కుమార్ గురువారం తెలిపారు.

14న బద్దిపోచమ్మ వార్షికోత్సవం

గూడూరు: మండల కేంద్రంలోని పాకాలవాగు ఒడ్డున బద్ది పోచమ్మ ఆలయం నిర్మించి 3 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల 14వ తేదీ ఆదివారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి భానూ ప్రకాష్‌శాస్త్రి తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణంలో వేడుకలకు సంబంధించిన కరపత్రాలను పూజారితోపాటు కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెసరి శివ, గాదె సాగర్, మల్లేష్‌యాదవ్, మురళీగౌడ్ పాల్గొన్నారు.

సన్మార్గంలో నడిస్తే భగవంతుడి రక్షణ

మహబూబాబాద్ రూరల్: సన్మార్గంలో నడిచే వారికి భగవంతుడు అన్నివేళలా రక్షగా ఉంటాడని విభీషణ శరణాగతి ప్రవచనం తెలియజేస్తుందని ప్రముఖ ప్రవచకులు బ్రహ్మశ్రీ నోరి నారాయణమూర్తి అన్నారు. సీతారామచంద్ర స్వామివారి 66వ కల్యాణ వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మానుకోట జిల్లా కేంద్రంలోని శ్రీరామ ఆలయంలో విభీషణ శరణాగతి ప్రవచనంపై నారాయణమూర్తి భక్తులకు వివరించారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం..



మరిపెడ రూరల్: మరిపెడ మండలం లూనావత్ గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ నాయకుడు లూనావత్ కిషన్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. గురువారం ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశాడు. మృతుడు కిషన్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చాడు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు లూనావత్ వెంకన్న, బిక్కు నాయక్, మురళి, బొడ్డు వెంకన్న ఉన్నారు.

పూజలు ప్రారంభం

గూడూరు: మండలంలోని అప్పరాజ్‌పల్లిలో గ్రామస్తుల సహకారంతో నిర్మించిన సీతాలక్ష్మణహనుమత్ సమేత కోదండరామ చంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఉత్సవాలు గురువారం ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా మొదటి రోజు ఉదయం విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనము, రక్షాబంధనం, అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠ, ద్వారాతోరణపూజ, మూర్తికుంబ ఆవాహనము, మూలమంత్ర హోమం చేశారు. గ్రామానికి చెందిన సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ కమిటీ ఏర్పాట్లు చేశారు.

బైక్ ఢీ కొట్టిన ఘటనలో ఒకరిపై కేసు నమోదు

దంతాలపల్లి: మండల కేంద్రంలో బాలుడిని బైకు ఢీ కొట్టిన ఘటనలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరుణాకర్ గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన రూపురెడ్డి మహేందర్‌రెడ్డి కుమారుడు విశ్వవేదరెడ్డి మండలంలోని సెయింట్ మేరీ పాఠశాలలో యూకేజీ చదువుతున్నాడు. నానమ్మ ఉపేంద్ర మనుమడు విశ్వవేదరెడ్డిని పాఠశాల బస్సు ఎక్కించేందుకు బుధవారం ఉదయం రోడ్డుపైకి తీసుకెళ్లింది. ఉపేంద్ర మరొక మనుమడు కార్తికేయరెడ్డి వారి వెంట వెళ్లాడు. ఈ క్రమంలో మండలంలో దాట్ల గ్రామానికి చెందిన నర్కుటి సాయిప్రసాద్ ద్విచక్రవాహనంపై వెళ్తూ కార్తికేయరెడ్డిని ఢీకొట్టాడు. దీంతో కార్తికేయరెడ్డికి గాయాలయ్యాయి. తండ్రి మహేందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డోర్నకల్‌లో ఒకరిపై..

డోర్నకల్: డోర్నకల్ మెయిన్ రోడ్డులో గురువారం బీజేపీ నాయకులు కాపరబోయిన సత్యనారాయణ, వ్యాపారి సుశీల్‌కుమార్‌జైన్ పరస్పరం ఘర్షణ పడ్డారు. సీఐ ఉపేందర్‌రావు, ఎస్సై సంతోష్‌రావు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. ఇరువురిపై కేసు నమోదు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రంజాన్ వేడుకలు

మరిపెడ: రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



చిన్నగూడూరు: రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



కేసముద్రం: ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బలరాంనాయక్



జిల్లా వ్యాప్తంగా గురువారం రంజాన్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. సమీపంలోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. - సాక్షి నెట్‌వర్క్



బయ్యారం: ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలు



తొర్రూరులో..



గూడూరు: ప్రార్థనలో పాల్గొన్న చిన్నారులు



మహబూబాబాద్ రూరల్: పాత బజారు ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



నెల్లికుదురు: ఆలింగనం చేసుకుంటున్న ముస్లిం చిన్నారులు



కురవిలో..



నర్సింహులపేట: కొమ్ములవంచలో..



కేసముద్రం: ఇనుగుర్తిలో..



దంతాపల్లి: కుమ్మరికుంట్ల గ్రామంలో..



డోర్నకల్‌లో..



గార్ల: ఈద్గాలో నమాజ్ చేస్తున్న ముస్లింలు

ఖనిజ అక్రమ రవాణా నియంత్రణలో విఫలం



మాట్లాడుతున్న వెంకట్‌లాల్

గార్ల: మండలంలోని సేరిపురం పంచాయతీలో గల బెరైటీస్ ఖనిజ అక్రమ రవాణాను నియంత్రిచడంలో సంబంధిత అధికారులు వైఫల్యం చెందారని మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ మాలోత్ వెంకట్‌లాల్ ఆరోపించారు. గురువారం మైనింగ్ గుట్టల ప్రాంతాన్ని సందర్శించిన అనంతరం వారు గార్లలో విలేకరులతో మాట్లాడారు. స్థానికంగా ఉండే కొంత మంది అమాయక గిరిజన ప్రజలకు ప్రలోభాలు పెట్టి కొంతకాలంగా కోట్ల రూపాయల విలువ చేసే ఖనిజాన్ని మైనింగ్ మాఫియా తరలిస్తూ ప్రభుత్వ ధనాన్ని దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో అక్రమ మైనింగ్ మాఫియాపై రాష్ట్ర అటవీశాఖ మంత్రి, రాష్ట్ర అటవీశాఖ అధికారులను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. సమావేశంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, దీకొండ రాము పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామానికి చెందిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ అంబాల అంబరీష తల్లి దుర్గమ్మ ఇటీవల మృతిచెందగా ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ గురువారం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో చుక్కల ఉదయ్ చందర్, అంజయ్య, సత్యనారాయణ, మైస నాగయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

హక్కుల కోసం రైతులు ఉద్యమించాలి

నెహ్రూసెంటర్: దేశంలో రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని, రైతులు ఐక్యమత్యంతో తమ హక్కుల కోసం ఉద్యమించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్ అన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో సంఘం జెండాను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సూర్య నాయక్, సింహాద్రి, గణేష్, జనార్దన్, దల్‌సింగ్, వీరన్న, ధర్మానాయక్, రాము పాల్గొన్నారు.

డోర్నకల్: స్థానిక సీపీఎం కార్యాలయంలో గురువారం రైతు సంఘం ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. సంఘం జిల్లా నాయకుడు బొబ్బ వెంకటరెడ్డి సంఘం జెండాను ఆవిష్కరించాడు. కార్యక్రమంలో సంఘ నాయకులు వెంకన్న, వీరన్న, సైదులు, శ్రీనివాస్, మల్లేశం పాల్గొన్నారు.



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న సుధాకర్

‘ప్రజలను చైతన్యపర్చిన విప్లవ కళాకారుడు’

నెహ్రూసెంటర్: విప్లవ పోరాటాల్లో ప్రజలను చైతన్య పర్చిన గొప్పవిప్లవ కళాకారుడు అరుణోదయ సంస్కృతిక వ్యవస్థాపక అధ్యక్షుడు కానూరి వెంకటేశ్వర రావు అని అరుణోదయ జిల్లా కార్యదర్శి ఈర్ల వెంకన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రజాపంథా కార్యాలయంలో గురువారం సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదలు శ్రీకాకుళం గిరిజన ఉద్యమం, గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమం వరకు ప్రజలను చైతన్య పర్చిన విప్లవ కళాకారుడు కానూరి అని కొనియాడారు. ప్రజల కోసం రచనలు చేస్తూ ఎందరికో స్ఫూర్తి నిలిచి అరుణోదయ రామారావు, నాగన్న, విమలక్క లాంటి కళాకారులను తీర్చిదిద్దన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కళ తన కోసం కళ ప్రజల కోసం అని చాటి చెప్పిన గొప్పవ్యక్తి కానూరి జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపెల్లి రవి, నాయకులు పైండ్ల యాకయ్య, ఆవుల కట్టయ్య, ఇరెల్లి మల్లేష్, దొడ్డ రాజు, వీరన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకన్న

బలహీనవర్గాల ఆశాజ్యోతి పూలే

బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహం, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. దేశంలో ఉన్న అసమానతలు తొలగి అంటరానితనం, నిరక్షరాస్యత నుంచి అందరికి విముక్తి కలిగించి అక్షరాస్యత కోసం తపించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. సమాజాన్ని శక్తివంతం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న అధ్యాపకులు



నెహ్రూసెంటర్: నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు



గార్ల: పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



తొర్రూరులో..



బయ్యారంలో..



పెద్దవంగరలో..



డోర్నకల్: ఎంపీపీఎస్‌లో..

నగదు లేదు.. కిట్లు లేవు

- నిలిచిన ఎంసీహెచ్, న్యూట్రిషన్ కిట్ల సరఫరా
- గర్భిణులు, బాలింతలకు తప్పని ఎదురు చూపులు

నెహ్రూసెంటర్: మాతా శిశు సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రస్తుతం తల్లులకు, గర్భిణులకు అందడం లేదు. జిల్లాలో రెండు పథకాల కిట్లకు కొరత ఏర్పడింది. దీంతో ఎంసీహెచ్ (మదర్ అండ్ చైల్డ్ హెల్త్) కిట్లతోపాటు గర్భిణులకు అందాల్సిన న్యూట్రిషన్ కిట్లు సైతం నిలిచిపోయాయి. 2017నుంచి ఎంసీహెచ్ కిట్ పథకం ప్రవేశ పెట్టగా, 2023 నుంచి న్యూట్రిషన్ కిట్ పథకాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీ అయిన బాలింతలకు ఇవ్వాల్సిన కిట్లు ఇవ్వకపోవడంతోపాటు డబ్బులు కూడా రావడం లేదు. ఇకపై ఈ పథకాలను స్వస్తి పలుకుతారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలే లక్ష్యంగా..

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలనే లక్ష్యంతో ఎంసీహెచ్ కిట్ల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. కొద్ది కాలం కిట్ల సరఫరా జరుగగా గర్భిణుల్లో రక్తహీనత నివారణ కోసం న్యూట్రిషన్ కిట్ల పంపిణీ ప్రారంభించారు. కాగా ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి కిట్ల పంపిణీ పూర్తిగా నిలిచిపోయింది. పైనుంచి కిట్ల సరఫరా నిలిచిపోవడంతో పంపిణీ చేయడం లేదని వైద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. కిట్లతో పాటు ఆడపిల్ల పుడితే రూ.13వేలు, మగ శిశువు పుడితే రూ.12వేలను నాలుగు విడతల్లో జమ చేయాల్సి ఉండగా ఏళ్ల తరబడి చెల్లించాల్సిన బకాయిలు పెండింగ్‌లోనే ఉన్నాయి. కిట్లు సరఫరా నిలిచిపోవడంతో బాలింతలకు, గర్భిణులకు ఎదురు చూపులు తప్పడం లేదు. ప్రభుత్వం మారడంతో కిట్ల సరఫరా నిలిచిపోగా ఎప్పుడొస్తాయా అని అబ్దిదారులు ఎదురు చూస్తున్నారు.

రాగానే పంపిణీ చేస్తాం..

ఎంసీహెచ్ కిట్లతోపాటు న్యూట్రిషన్ కిట్లు ఉన్న వరకు పంపిణీ చేశాం. ఉన్నతాధికారులకు తెలియజేశాం. రాగానే ప్రతి ఒక్కరికి అందజేస్తాం. ఇప్పటి వరకు రావాల్సిన వారి వివరాలను నమోదు చేశాం. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రితోపాటు పీహెచ్‌సీల పరిధిలో కూడా బాలింతలు, గర్భిణులకు అందజేస్తాం.

- బిందుశ్రీ, ప్రోగ్రాం ఆఫీసర్

పోరాటాలతోనే పీడిత ప్రజల విముక్తి

బయ్యారం: ప్రతిఘటన పోరాటాలతోనే పీడిత ప్రజల విముక్తి సాధ్యమని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. శ్రీకాకుళ సాయుధ పోరాట నిర్మాత పైలా వాసుదేవరావు వర్ధంతి సందర్భంగా గురువారం బయ్యారంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం ఐలయ్య మాట్లాడారు. తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న ఆదివాసీ గిరిజనులను చైతన్యం చేసేందుకు పైలా తన ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా చేసి విప్లవోద్యమంలో అగ్రనాయకుడిగా ఎదిగారన్నారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ భిక్షం, నాయకులు వీరభద్రం, రాకేష్, శేషు, బుచ్చయ్య, నాగేశ్వరరావు, మురళి, ఐలయ్య, విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

విగ్రహాల ముస్తాబు

డోర్నకల్: ఈనెల 17న శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణానికి విగ్రహాలు ముస్తాబవుతున్నాయి. పాతడోర్నకల్‌లో రాజస్థాన్‌కు చెందిన కుటుంబీకులు సీతారాముల విగ్రహాలను తయారు చేస్తున్నారు. శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, ఆంజనేయుడి విగ్రహాలను పెద్ద ఎత్తున తయారు చేసి సిద్ధంగా ఉంచారు.



సిద్ధమైన రాముడి విగ్రహాలు

విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి



కేసముద్రం: ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై ఎద్దు మృతి చెందిన సంఘటన ఇనుగుర్తి మండలం తారాసింగ్‌తండా జీపీ శివారు కాశీరాం తండాలో గురువారం చోటుచేసుకుంది. తండావాసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. తండాకు చెందిన బానోతు రమేష్ అనే రైతు, తనకున్న ఎడ్లను మేత మేపేందుకు వ్యవసాయ బావి వద్దకు తీసుకెళ్లాడు. బావి పక్కనే ఉన్న విద్యుత్‌స్తంభం ఎర్త్‌వైర్‌కు ఎద్దు తాకడంతో విద్యుత్ షాక్ గురై పక్కనే ఉన్న వ్యవసాయబావిలో పడి అక్కడికక్కడే మృతి చెందింది. చుట్టు పక్కలున్న రైతులు ఎద్దును బయటకు తీశారు. మృతి చెందిన ఎద్దు విలువ రూ.70వేలు ఉంటుందని బాధిత రైతు విలపించాడు.